
# పీ. శివశంకర్ గారి జీవిత చరిత్ర






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి కాంగ్రెస్ నాయకుడు రిటైర్డ్ జడ్జి

## "బిసి రిజర్వేషన్ల ఏర్పాటులో శివశంకర్ గారి కష్టాలు ఎన్నో "

బీబీ (సీరియల్ 9వ భాగం)

ప్రజా స్వేచ్ఛ - ఎల్బీనగర్ ప్రతినిధి



**కోడూరి చంద్రయ్య**
**6281606258**

ఈ మేరకు 1966 జూలై 29న జి ఓ నెంబర్ 1880 (విద్య) ను ప్రభుత్వం జారీ చేసింది.దీన్ని హైకోర్టులో సవాల్ చేశారు. జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని ధర్మాసనం గతంలో చెప్పిన కారణాలతోనే మళ్లీ జి ఓ ను కొట్టి వేసింది. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్ళింది. అది హైకోర్టు తీర్పునే సమర్ధించింది. ఏదైతేనేం కథ మళ్లీ మొదటికి వచ్చింది. అప్పటికే మంత్రి అయిన జె వి నర్సింగరావు ద్వారా మళ్లీ సీఎం చుట్టూ ప్రదక్షిణాలు శివశంకర్ గారు చేశారు. అలా తిరగగా తిరగగా రెండేళ్లకు 1968 ఏప్రిల్ 12 నాడు కొత్త కమిషన్ను నియమిస్తూ జీ వో నెంబర్ 870 జారీ చేసింది ప్రభుత్వం. ఈ జి ఓ లో సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన వర్గాల జాబితా తయారు చేయటం విద్య ఆర్థికపరంగా వాళ్ల అభివృద్ధికి విద్య సంస్థల్లో రిజర్వేషన్లు ఉపకార వేతనాలలోను ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్ల విషయాలలో ప్రభుత్వానికి నిర్దిష్టమైన సిఫార్సులు చేయటం ఈ కమిషన్ లక్ష్యాలుగా ప్రభుత్వం పేర్కొన్నది. కమిషన్ చైర్మన్ గా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి మనోహర్ ప్రసాదును నియమించింది. కానీ ఈ పదవికి 1968లో ఆయన రాజీనామా చేశారు. దీంతో ఆ స్థానంలో పదవి విరమణ చేసిన ప్రభుత్వ అధికారి అనంతరామన్ ను 1969 అక్టోబర్ 29న నియమించారు. అనంతరామన్ కమిషన్ సమగ్ర అధ్యయనం చేశాక 93 కులాలు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడినాయని నిర్ణయించింది. శవీరిని ఏ, బి, సి, డి లుగా వర్గీకరించింది. తగిన సిఫారసులతో 1970 జూన్ 20న ప్రభుత్వానికి తన నివేదిక సమర్పించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ సిఫారసులను అంగీకరించింది. వర్గీకరణను ఆమోదించింది. ఆ మేరకు 1970 సెప్టెంబర్ 23న జి ఓ నెంబర్ 1793 (విద్య) విడుదల చేసింది. శివశంకర్ గారిని ప్రభుత్వ న్యాయవాదిగా నియమించింది. ఈ కమిషన్ సిఫారసులను కోర్టుల్లో ఎవరన్నా సవాల్ చేస్తే అవి వీగిపోకుండా గెలిపించేలా మీ అనుభవంతో మీరే చూడాలి. ఈసారి కూడా వీగిపోతే ఇక ప్రభుత్వం మళ్ళీ మళ్ళీ ఈ ప్రయత్నం చేయదు అని శివశంకర్ గారికి సీఎం బ్రహ్మానంద రెడ్డి తేల్చి చెప్పారు. అనుకున్నట్లే మెడికల్ కాలేజీల్లో సీట్లు రాణి కొందరు ఈ జీవోను సవాల్ చేస్తూ హైకోర్టులో రిట్ పిటిషన్లు వేశారు. దాంతో ఈ జీ వో చెల్లదంటూ 1971 మే 13న హైకోర్టు తీర్పు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వానికి అప్పటికే అప్పెలతో విసుగొచ్చింది. సుప్రీంకోర్టుకు వెళ్లాలన్న శివశంకర్ గారి అభ్యర్థనకు స్పందించలేదు. ఎన్ని రకాలుగా చెప్పినా ప్రభుత్వం స్పందించక పోయేసరికి అప్పీల్ కు ప్రభుత్వం అంగీకరించకపోతే "నాకీ ప్రభుత్వ న్యాయవాది పదవి అక్కరలేదు. అని రాజీనామా చేస్తా , బీసీల తరపున నేనే సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తా" అని శివశంకర్ గారు స్పష్టం చేసేసరికి అప్పీల్ కు ప్రభుత్వం అంగీకరించింది. ప్రభుత్వం తరపున రెండు సెట్ల పిటిషన్లు వేశారు. 1, ఎస్ వి గుప్తా , పి శివశంకర్ గారు, పిపి రావు (కేసు సిఏ నెంబర్ 901/1971) 2, పి శివశంకర్ గారు పి పి రావు గారు కేసు సిఐ నెంబర్ 902,903/ 1971) ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ చేపట్టింది 1953 నుండి ఇప్పటివరకు బీసీ కులాల జాబితా చరిత్రన్నంత క్రమ పద్ధతిలో శివశంకర్ గారు వివరించారు. ఇక అడగటానికి ఏమీ లేదు. అనే దశ దాకా శివశంకర్ గారు తన మేధస్సునంత కూడగట్టి వాదించారు. చివరకు ఏపీ ప్రభుత్వం ప్రకటించిన జాబితా సరైనదే, ఈ జాబితా ప్రకారం రిజర్వేషన్లను ప్రభుత్వం అమలు చేయవచ్చు, అని సుప్రీంకోర్టు 1970 సెప్టెంబర్ 23 నాటి జీవో 1793 చెల్లుబాటు అవుతుంది అని రాష్ట్ర ప్రభుత్వానికి యూఎస్ వి బలరాం తదితరులకు మధ్య నడిచిన కేసులో 1972 జనవరి 28న సుప్రీంకోర్టు తీర్పు విలువరించింది. 1953 నుండి 1972 వరకు దాదాపు రెండు దశాబ్దాల పాటు దూరమైన న్యాయం బీసీలకు దక్కింది. శివ శంకర్ గారు గెలిచిన ఈ కేసు వల్లే బీసీ జాబితా రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయి. బీసీ కులాల జాబితా తయారీకి జరిగిన కృషిలో కోర్టు పోరాటాలలో అడుగడుగున కనిపించింది వినిపించింది శివ శంకర్ గారే ! తర్వాయి భాగం రేపటి సంచికలో

# చేనేతకారుల శ్రమ వెలకట్టలేనిది: నటి రాశి

**- సిల్క్ ఆఫ్ ఇండియా హ్యాండ్లూమ్ ఎక్స్‌పో ను ప్రారంభించిన సినీ నటి రాశి.**

**ఎల్ బీ నగర్ ప్రజా స్వేచ్ఛ ప్రతినిదిజి జులై 19:** బెంగాల్ హండ్లూమ్ ఆర్ట్ ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్య నిగమాగమంలో నిర్వహించబడుతున్న సిల్క్ ఆఫ్ ఇండియా హ్యాండ్లూమ్ ఎక్స్‌పో 2024 ను సినీ నటి రాశి ఆర్గనైజర్ సోమనాథ్, అభిజిత్ కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ నెల 19 నుంచి 25 వరకు కొనసాగుతున్న ఈ సిల్క్ ఆఫ్ ఇండియా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ లాంచ్‌లో పాల్గొనడం గొప్ప గౌరవంగా, ఆనందంగా ఉందని రాశి అన్నారు. మన దేశానికి వస్త్ర ఉత్పత్తిలో సుదీర్ఘమైన, విశిష్టమైన చరిత్ర ఉందని, మన సాంస్కృతిక ఫాబ్రిక్‌లో చేనేత నేత ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని ఆమె అన్నారు. మన కళాకారులు నేసిన ప్రతి దారం సంప్రదాయం, నైపుణ్యం మరియు అంకితభావాన్ని చెబుతుంది. తరతరాలుగా ఈ పురాతన పద్ధతులను భద్రపరిచిన మన హస్తకళాకారుల శాశ్వత వారసత్వానికి ఇది నిదర్శనం అని రాశి అన్నారు. "బెంగాల్ హ్యాండ్లూమ్ ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించే సిల్క్ ఆఫ్ ఇండియా ప్రాంతం అంతటా 50ం మాస్టర్ వీవర్ల నుండి చేతితో నేసిన వస్త్రాలు మరియు సాంప్రదాయ చేతిపనుల అసాధారణ ప్రదర్శనతో సందర్శకులను అబ్బురపరిచేలా ఏర్పాటు చేయబడింది. చీరలు, స్కార్ఫ్‌లు, బట్టలు, గృహ వస్త్రాలు మరియు మరిన్నింటితో సహా అనేక రకాల చేనేత ఉత్పత్తులను అన్వేషించండి, ఇవన్నీ సాంప్రదాయ పద్ధతులను ఉపయోగించి నైపుణ్యం కలిగిన నేత కార్మికులు రూపొందించారు, జూలై 25 వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుంది అని సోమనాథ్ తెలిపారు. "మా ప్రతిభావంతులైన నేత కార్మికులను ప్రోత్సహించడానికి మరియు మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించిన సిల్క్ ఆఫ్ ఇండియా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించడం మాకు చాలా ఆనందంగా ఉంది, ఈ ఎగ్జిబిషన్ చేనేత వస్త్రాల అందం మరియు ప్రాముఖ్యతను అభినందించడానికి మరియు వారి వారసత్వం కొనసాగుతుందని నిర్ధారించుకోవడానికి సమాజానికి ఒక అవకాశం అని అభిజిత్ అన్నారు. బనారసి చీర, భాగల్‌పురి సిల్క్, బెంగుళూరు సిల్క్, చెన్నై సిల్క్, మైసూర్ సిల్క్, ధర్మవరం, పోచంపల్లి, జమ్దానీ, లెనిన్ కాటన్, టస్సార్, విష్ణుపురి సిల్క్, డ్రెస్ మెటీరియల్, చందేరి, ఆభరణాలు మొదలైన వాటిలో తమ కళను ప్రదర్శిస్తున్నారు.



